వైట్ కాలర్ ఉద్యోగాలకు అత్యున్నత చదువులతో పనిలేదు. ఇంటర్మీడియట్ పూర్తయి, పదిహేడేళ్లు నిండితే చాలు.. సర్కారు కొలువుల్లో దూసుకుపోవచ్చు! వీటిలో ఏటా క్రమం తప్పకుండా వెలువడుతోన్న నియామక ప్రకటనలే ఎక్కువ. అందువల్ల లక్ష్యంగా చేసుకుంటే విజయం సాధించవచ్చు. ఆరు నెలలకు ఒకసారి నియామకాలు జరిపే ఉద్యోగాలూ ఉన్నాయి. ఆసక్తి ప్రకారం.. కేంద్ర ప్రభుత్వ శాఖలు, విభాగాలు; రైల్వే, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, కోస్టు గార్డు మొదలైనవి ఎంచుకోవచ్చు. రాష్ట్ర స్థాయిలో.. పోలీస్, ఫారెస్ట్, ఎక్సైజ్ శాఖ... ఉద్యోగాల్లో చేరవచ్చు.

ఇంటర్మీడియట్‌లో ఉన్నప్పుడే.. అన్ని ఉద్యోగాల గురించీ తెలుసుకుని, స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకుని, ముందస్తు సన్నద్ధత ఆరంభిస్తే కోర్సు పూర్తయిన వెంటనే తక్కువ వ్యవధిలోనే ఉద్యోగం పొందవచ్చు. చిన్న వయసులోనే ఉద్యోగంలో చేరినవాళ్లు అనుభవం, ప్రతిభతో త్వరగా ఉన్నత హోదాకు చేరుకోవచ్చు. ఇంటర్/ ప్లస్ 2 విద్యార్హతతో ఉన్న ఉద్యోగాలు రక్షణ రంగంలోనే ఎక్కువ. ఎంపీసీ విద్యార్థులైతే మేటి అవకాశాలు పొందవచ్చు. పోస్టును బట్టి శిక్షణ అనంతరం నెలకు రూ.50 వేల నుంచి లక్షకు పైగా వేతనం అందించే ఉద్యోగాలు కేంద్ర దళాల్లో ఉన్నాయి. కేంద్రం, రాష్ట్రంలోని ఇతర విభాగాల్లో ఉద్యోగాలు పొందేవారు సుమారు రూ.35 వేలు, ఆపైన జీతం పొందవచ్చు. అన్ని పరీక్షల్లోనూ.. ఆప్టిట్యూడ్, ఆంగ్ల పరిజ్ఞానం, జనరల్ నాలెడ్జ్, వర్తమాన వ్యవహారాలపై ప్రశ్నలు సంధిస్తున్నారు. అందువల్ల ఈ విభాగాలపై పట్టు సాధించాలి. పరీక్ష ఏదైనప్పటికీ పోటీ ప్రపంచంలో ముందు నుంచీ సన్నద్ధమైనవారే తుది జాబితాలో నిలవడానికి అవకాశాలెక్కువని గుర్తుంచుకోవాలి.

రక్షణ రంగంలో...

ఈ నియామకాలు అగ్నివీర్ పేరుతో చేపడుతున్నారు. అందులో ఎంపికై, నాలుగేళ్లు సేవలు అందించాలి. తర్వాత దశలో అవకాశం వచ్చిన వారు శాశ్వత ఉద్యోగులుగా కొనసాగవచ్చు.

ఎయిర్ ఫోర్స్:

ఎయిర్ మెన్ విభాగంలో గ్రూప్ ఎక్స్, వై ట్రేడుల్లో పలు ఉద్యోగాలకు ఇంటర్ పూర్తిచేసుకున్నవారు పోటీ పడవచ్చు.

గ్రూప్ ఎక్స్: ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ తప్ప మిగిలిన పోస్టులకు ఇంటర్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్, ఇంగ్లిష్ సబ్జెక్టులతో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి. ఆంగ్లంలో 50 శాతం మార్కులు ఉండాలి.

గ్రూప్ వై: మెడికల్ అసిస్టెంట్, మ్యూజీషియన్ కాకుండా మిగిలినవాటికి ఏదైనా గ్రూపుతో ఇంటర్‌లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంగ్లిష్‌లో 50 శాతం తప్పనిసరి. మెడికల్ అసిస్టెంట్ ట్రేడ్ కోసం బైపీసీతో ఇంటర్‌లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి. విడిగా ఆంగ్లంలో 50 శాతం మార్కులు తప్పనిసరి. అన్ని పోస్టులకు నిర్దేశిత ఎత్తు, అందుకు తగ్గ బరువు అవసరం. వయసు 17 నుంచి 21 ఏళ్లలోపు ఉండాలి.

ప్రకటనలు: ఏడాదికి రెండుసార్లు వెలువడతాయి. పరీక్షలో ప్రతిభ, ఫిజికల్, మెడికల్ టెస్టులతో నియామకాలుంటాయి. గ్రూప్ ఎక్స్ విభాగంలో ఎంపికైనవారికి ఫిట్టర్, గ్రూప్ వై విభాగంలో చేరినవారికి టెక్నీషియన్ ట్రేడులు కేటాయిస్తారు. నాన్‌టెక్నికల్ ట్రేడుల్లో అకౌంట్ అసిస్టెంట్, అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్, ఎయిర్ ఫోర్స్ పోలీస్, సెక్యూరిటీ అసిస్టెంట్...తదితర ఉద్యోగాలు ఉంటాయి. శాశ్వత ఉద్యోగంలో అవకాశం వచ్చిన వారికి గ్రూప్ ఎక్స్ ట్రేడుల్లో రూ.33,100, గ్రూప్ వై ట్రేడులకు రూ.26,900 మూలవేతనం అందిస్తారు. దీనికి డీఏ, హెచ్‌ఆర్‌ఏ అదనం. వీరు కెరియర్‌లో ఎయిర్ క్రాఫ్ట్స్‌మెన్ నుంచి మాస్టర్ వారంట్ ఆఫీసర్ వరకు చేరుకోవచ్చు. ప్రతిభావంతులు ఆఫీసర్ హోదా అందుకోవడానికీ అవకాశం ఉంది.

ఆర్మీ:

సోల్జర్ క్లర్క్, స్టోర్ కీపర్ పోస్టులకు మ్యాథ్స్, ఇంగ్లిష్ సబ్జెక్టులతో ఇంటర్‌లో 60 శాతం మార్కులు అవసరం. అలాగే ప్రతి సబ్జెక్టులోనూ 50 శాతం మార్కులు తప్పనిసరి.

సోల్జర్ టెక్: ఎంపీసీ గ్రూపులో 50 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణులు అర్హులు. ప్రతి సబ్జెక్టులోనూ కనీసం 40 శాతం మార్కులు ఉండాలి.

సోల్జర్ నర్సింగ్ అసిస్టెంట్: బైపీసీలో 50 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణత, ప్రతి సబ్జెక్టులోనూ 40 శాతం మార్కులు ఉండాలి. వయసు పోస్టు బట్టి 17 నుంచి 21 లేదా 23 ఏళ్లలోపు ఉండాలి.

ప్రకటనలు: ఏడాదికి రెండుసార్లు వెలువడతాయి. పరీక్షలో చూపిన ప్రతిభ, ఫిజికల్, మెడికల్ టెస్టులతో నియామకాలుంటాయి. శాశ్వత ఉద్యోగిగా అవకాశం వచ్చినవారికి రూ.21,700 మూలవేతనంతోపాటు రూ.5200 మిలటరీ సర్వీస్ పే చెల్లిస్తారు. దీనికి డీఏ, హెచ్‌ఆర్‌ఏ అదనం.

నేవీ:

భారతీయ నౌకాదళంలో ఆర్టిఫీషర్ అప్రెంటిస్, సీనియర్ సెకెండరీ రిక్రూట్ పోస్టులకు ఎంపీసీతో ఇంటర్ పూర్తికావాలి. రాత పరీక్ష, ఫిజికల్ టెస్టు, మెడికల్ టెస్టుల ద్వారా నియామకాలు చేపడతారు. ఏడాదికి రెండుసార్లు ప్రకటనలు వెలువడతాయి. శాశ్వత కొలువుకు ఎంపికైనవారికి రూ.21,700 మూల వేతనం అందుతుంది. దీనికి మిలటరీ సర్వీస్ పే రూ.5200 అదనం. ఏఏకు ఎంపికైనవారు రూ.6200 గ్రూప్ ఎక్స్ పే కింద అదనంగా అందుకుంటారు. వీటన్నింటితోపాటు డీఏ, హెచ్‌ఆర్‌ఏ ఉంటాయి. వీరు మాస్టర్ చీఫ్ పెట్టీ ఆఫీసర్ హోదా వరకు చేరుకుంటారు.

కోస్టు గార్డు:

కోస్టు గార్డులో నేవిక్ జనరల్ డ్యూటీ పోస్టులకు ఇంటర్ ఎంపీసీ వారు దరఖాస్తు చేసుకోవచ్చు. 50 శాతం మార్కులు ఉండాలి. 18 - 22 ఏళ్లలోపు వయసుండాలి. రాత పరీక్ష, పీఈటీ, మెడికల్ టెస్టులతో నియామకాలు చేపడతారు. ఈ ప్రకటనలు ఏటా రెండుసార్లు వెలువడతాయి. వీరికి రూ.21,700 మూలవేతనం అందుతుంది. దీనికి డీఏ, హెచ్‌ఆర్‌ఏ, ఇతర అలవెన్సులు అదనం. భవిష్యత్తులో ప్రధానాధికారి హోదాకు చేరుకోవచ్చు.

చదువుతోపాటు ఉద్యోగం..

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నిర్వహించే నేషనల్ డిఫెన్స్ అకాడెమీ అండ్ నేవల్ అకాడెమీ (ఎన్‌డీఏ అండ్ ఎన్ఏ) పరీక్షను మహిళలతోపాటు ఇంటర్ అన్ని గ్రూపుల వారూ రాసుకోవచ్చు. ఎంపికైనవారు బీఏ, బీఎస్సీ, బీటెక్ కోర్సులను ఉచితంగా చదువుకోవచ్చు. శిక్షణ అనంతరం వీరిని ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్సుల్లో లెవెల్ 10 హోదాతో విధుల్లోకి తీసుకుంటారు. అలాగే ఆర్మీ 10+2 టెక్ ఎంట్రీ, నేవీ 10+2 బీటెక్ క్యాడెట్ ఎంట్రీ పోస్టులకు ఇంటర్ ఎంపీసీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఐఐటీ-జేఈఈ స్కోరు, ఇంటర్వ్యూలతో నియామకాలు చేపడతారు. వీరికి నిర్దేశిత బ్రాంచీల్లో బీటెక్ కోర్సు ఉచితంగా అందించి, శిక్షణ అనంతరం లెవెల్ 10 హోదాతో విధుల్లోకి తీసుకుంటారు.

ఈ మూడు ప్రకటనలూ ఏడాదికి రెండుసార్లు చొప్పున వెలువడతాయి. రక్షణ రంగంలో సత్తా చాటాలనుకున్నవారు ఎన్‌డీఏ అండ్ ఎన్ఏ పరీక్షలో విజయం సాధిస్తే అత్యున్నత హోదాను అందుకోవచ్చు. భవిష్యత్తులో వీరు త్రివిధ దళాలకు అధిపతీ కావచ్చు. ఇంటర్ బైపీసీతో ఆర్మీ నర్సింగ్ కాలేజీలో బీఎస్సీ నర్సింగ్ పూర్తిచేసుకుని, లెఫ్టినెంట్‌గా సేవలు అందించే అవకాశం మహిళలకు కల్పించారు.

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా...

సీహెచ్ఎస్ఎల్: కంబైన్డ్ హయ్యర్ సెకండరీ లెవెల్ (సీహెచ్ఎస్ఎల్) పోస్టులను స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్సీ) దాదాపు ఏటా భర్తీ చేస్తుంది. ఎంపికైనవారు కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో లోయర్ డివిజన్ క్లర్క్ (ఎల్‌డీసీ), జూనియర్ సెక్రటేరియల్ అసిస్టెంట్ (జేఎస్ఏ), పోస్టల్ అసిస్టెంట్/ సార్టింగ్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ విధులను నిర్వర్తించవచ్చు. పరీక్షలో చూపిన ప్రతిభ, స్కిల్ టెస్టు ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఇంటర్ అన్ని గ్రూపులవారూ అర్హులే.

స్టెనోగ్రాఫర్: కేంద్రానికి చెందిన వివిధ శాఖలు, విభాగాల్లో స్టెనోగ్రాఫర్ పోస్టులకు ఎస్ఎస్సీ ఏడాది/రెండేళ్లకు ఒకసారి ప్రకటనలు విడుదలచేస్తోంది. ఇంటర్ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. ముందుగా రాత పరీక్ష నిర్వహిస్తారు. అనంతరం స్టెనో స్కిల్ టెస్టు ఉంటుంది. ఇందులో అర్హత సాధిస్తే స్టెనోగ్రాఫర్‌గా విధులు నిర్వర్తించవచ్చు. వయసు పోస్టును బట్టి 18 నుంచి 27/30 ఏళ్లలోపు ఉండాలి. (ఈ ప్రకటన వెలువడింది. ఆగస్టు 23 లోగా దరఖాస్తు చేసుకోవచ్చు)

రైల్వే విభాగంలో..

జూనియర్ క్లర్క్ కం టైపిస్ట్, అకౌంట్స్ క్లర్క్ కం టైపిస్ట్, జూనియర్ టైం కీపర్, ట్రైన్స్ క్లర్క్, కమర్షియల్ కం టికెట్ క్లర్క్ పోస్టులకు పోటీ పడవచ్చు. 18 నుంచి 30 ఏళ్లలోపు వారు అర్హులు. ప్రకటనలు మూడేళ్లకు ఒకసారి ఆశించవచ్చు. కమర్షియల్ కం టికెట్ క్లర్క్ లెవెల్ 3 ఉద్యోగం. మిగిలినవన్నీ లెవెల్ 2 ఉద్యోగాలు. లెవెల్ 3కి 21,700; లెవెల్ 2 పోస్టులకు రూ.19,900 మూలవేతనం అందుతుంది. ఈ పోస్టులను రెండు దశల్లో నిర్వహించే రాత పరీక్షల్లో చూపిన ప్రతిభతో భర్తీ చేస్తారు. పోస్టు బట్టి టైప్ లేదా స్కిల్ టెస్టు ఉంటుంది. పరీక్షను తెలుగులోనూ రాసుకోవచ్చు.

రాష్ట్ర స్థాయిలో..

కానిస్టేబుల్, జైలు వార్డర్, ఫైర్‌మెన్: ఈ ఉద్యోగాలకు ఇంటర్ అన్ని గ్రూపులవారూ అర్హులే. పరీక్ష, ఫిజికల్ టెస్టుల్లో అర్హత సాధించాలి. నిర్దేశిత శారీరక ప్రమాణాలు తప్పనిసరి. వయసు 18 నుంచి 24 ఏళ్లలోపు ఉండాలి. జైలు వార్డర్, ఫైర్ మెన్ పోస్టులకు 32 ఏళ్ల వయసు వరకు అవకాశం ఉంటుంది. మూడేళ్లకు ఒకసారి ప్రకటన ఆశించవచ్చు. ఎక్సైజ్ డిపార్టుమెంట్‌లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టులకు ఇంటర్ విద్యార్థులు పోటీ పడవచ్చు.

ఫారెస్ట్ సబ్ సర్వీస్‌లో.. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు 18 నుంచి 30 ఏళ్లలోపు వయసు ఉండాలి. నిర్దేశిత శారీరక ప్రమాణాలు తప్పనిసరి. పరీక్షలో చూపిన ప్రతిభ, నడకతో పోస్టులు భర్తీ చేస్తారు. ఇంటర్ అన్ని గ్రూపులవారికీ అవకాశం ఉంది.

పోటీలో ఎలా ఉంటున్నాం?

కాలేజీలో అయినా, ఉద్యోగంలో అయినా.. ప్రపంచం మొత్తం పోటీనే! ఎంత పరుగెడుతున్నా మనకంటే ముందుండాలని ప్రయత్నించే వారుంటారు. ముఖ్యంగా బృందంగా పనిచేసేటప్పుడైతే ఇది మరీ ఎక్కువ. అయితే ఇలాంటప్పుడే ఆ పోటీ ఆరోగ్యకరంగా ఉండటం ముఖ్యం. పోటీ ఎప్పుడూ మనల్ని మరింత ప్రోత్సహించేలా ఉండాలే తప్ప నిరాశకు లోనయ్యేలా, ఈర్ష్యాద్వేషాలకు గురిచేసేలా ఉండకూడదు. ఈ విషయంలో అవతలివారు ఎలా ఉంటున్నారనేది మనం నిర్ణయించలేకపోయినా.. మన ఆలోచనలను మన అదుపులో ఉంచుకోగలం. మరి ఈ ఆరోగ్యకరమైన పోటీ ఎలా?



బలహీనతలను మెరుగుపరుచుకోవడానికి ప్రయత్నించాలి.

- ప్రతి ఒక్కరిలోనూ ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. ఒకే అంశంపై అందరూ ఒకేలా ప్రదర్శన చూపకపోవచ్చు. మనం ఒక విషయంలో ఉత్తమంగా ఉన్నట్లే ఎదుటివారు కూడా వేరే అంశాల్లో అలా ఉంటారనే విషయాన్ని అంగీకరించాలి. అన్నింటిలోనూ మనమే ముందుండాలని భావించడం అధిక ఒత్తిడికి గురిచేస్తుంది. అలా జరగదని తెలిసినప్పుడు ఎదుటివారి మీద కోపాన్ని రాజేస్తుంది. అందుకే మన బలాలను ఉపయోగించుకుంటూనే
- విజయం ఎవరిదైనా సంతోషించగలగాలి. ఎదుటివారి విజయాల పట్ల బాధపడటం, పోల్చుకుని కుంగిపోవడం సరైన పద్ధతి కాదు. ఇది ఆరోగ్యకరమైన పోటీకి దోహదం చేయదు. ఒకరి విజయాలను మరొకరు సెలబ్రేట్ చేసుకోవడం, అదే సమయంలో అందరూ విజయవంతమయ్యేలా ఒకరినొకరు ప్రోత్సహించుకోవడం చాలా ముఖ్యం.
- పోటీలో ఎదుటివారి గురించి అధికంగా ఆలోచిస్తే మన గురించి ఆలోచించే అవకాశాన్ని కోల్పోతాం. 'ఎలా అయినా నేనే గెలవాలి' అనే తాపత్రయం సరైన దిశగా ప్రయాణానికి సంకేతం కాదు. పోటీలో ఎప్పుడూ ముందుండటం మంచిదే. కానీ గెలుపు ఓటములకు అతీతంగా పోటీని ఆస్వాదించడం అవసరం. గమ్యం కంటే దాన్ని చేరుకునే ప్రయాణం ముఖ్యమనే విషయాన్ని గుర్తించాలి. అధికంగా పోల్చుకోవడం అంత మంచిది కాదు.
- ఆరోగ్యకరమైన పోటీ ఎప్పుడూ మనకు ప్రేరణ ఇవ్వడమే కాదు, స్థాయికి మించి కష్టపడేలా స్ఫూర్తినివ్వాలి. వెనకపడినా విశ్వాసం కోల్పోకుండా ఉండటం, తిరిగి పూర్తిస్థాయిలో ప్రయత్నించడం అలవాటు చేయాలి. పాజిటివ్‌గా ఉండటం, ఆలోచించడం నేర్పించాలి.

- ఎప్పుడూ 'మీకు మీరే పోటీ' అనే విషయాన్ని గమనించాలి. రోజురోజుకూ మనలో కనిపించే ఉన్నతి మీద దృష్టి పెట్టాలి. సొంతంగా లక్ష్యాలు నిర్దేశించుకోవడం, వాటిని అందుకోవడానికి ప్రయత్నించడం ముఖ్యం. సీరియస్‌గా కష్టపడుతూనే సరదాగా తీసుకోవడం సాధన చేస్తే.. పోటీ ఎప్పుడూ మంచి ఫలితాలనే ఇస్తుంది!

విజయవాడలో

ప్రాజెక్ట్ అండ్ టీచింగ్

సంస్థ: బీడీపీఎస్ **స్టైపెండ్:** నెలకు రూ.12,000 **దరఖాస్తు గడువు:** ఆగస్టు 14
అర్హతలు: ప్రాజెక్ట్ అండ్ టీచింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/112d78

విశాఖపట్నంలో

బయోమెడికల్ ఇంజినీరింగ్

సంస్థ: ఇన్నోవేషన్ డిజైన్ కోషెంట్
స్టైపెండ్: నెలకు రూ.10,000-20,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 16
అర్హతలు: బయోఇన్ఫర్మేటిక్స్, బయాలజీ, బయోస్టాటిస్టిక్స్, సీ ప్రోగ్రామింగ్, డిజిటల్ సిగ్నల్ ప్రాసెసింగ్, మ్యాట్‌ల్యాబ్, రిసెర్చ్ అండ్ అనలిటిక్స్ నైపుణ్యాలు
internshala.com/i/168bf5

డిజిటల్ మార్కెటింగ్

సంస్థ: ఇన్నోవేషన్ డిజైన్ కోషెంట్
స్టైపెండ్: నెలకు రూ.15,000-20,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 16
అర్హతలు: అడోబ్ ఇన్‌డిజైన్, ఫొటోషాప్, ఫొటోషాప్ లైట్‌రూమ్ సీసీ, క్రియేటివ్ రైటింగ్, డేటా అనలిటిక్స్, డిజిటల్, సెర్చ్‌ఇంజిన్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఫొటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/6ebbf0

డిజిటల్ మార్కెటింగ్

సంస్థ: డిజిటల్ వర్క్ ఆఫ్ మౌత్ (డబ్ల్యూఓఎం) **స్టైపెండ్:** నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 17
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, డిజిటల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్‌మీడియా మార్కెటింగ్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ నైపుణ్యాలు
internshala.com/i/37cbf7

తాజా ఇంటర్న్‌షిప్‌లు

ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్

సంస్థ: ఆపిల్‌టన్ ఇన్నోవేషన్స్
స్టైపెండ్: నెలకు రూ.4,000-10,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 14
అర్హతలు: అమెజాన్ వెబ్ సర్వర్, అడ్వినో, ఏఆర్ఎం మైక్రోకంట్రోలర్, సీ++, సీ ప్రోగ్రామింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, మైక్రోసాఫ్ట్ అజర్, ఫైతాన్, రాస్‌బెరీ పీఐ నైపుణ్యాలు
internshala.com/i/d4f354

విశాఖపట్నం, హైదరాబాద్‌లలో

ఐఓటీ/ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్

సంస్థ: ఇన్నోవేషన్ డిజైన్ కోషెంట్
స్టైపెండ్: నెలకు రూ.20,000-25,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 16
అర్హతలు: అడ్వినో, ఏఆర్ఎం మైక్రోకంట్రోలర్, సీ++, సీ ప్రోగ్రామింగ్, ఈగల్, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఇంటర్నెట్ ఆఫ్‌థింగ్స్, జావా, మెషీన్ లెర్నింగ్, పీసీబీ డిజైన్, ఫైతాన్, రాస్‌బెరీ పీఐ నైపుణ్యాలు internshala.com/i/29d704

మంగళగిరి, విజయవాడలలో

ఆపరేషన్స్

సంస్థ: టోటల్ ఫ్రెష్ **స్టైపెండ్:** నెలకు రూ.3,000-6,000 **దరఖాస్తు గడువు:** ఆగస్టు 17
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్, ఆఫీస్, పవర్ పాయింట్, వర్డ్, రిపోర్ట్ రైటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/70310b

నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

సాహా ఇన్‌స్టిట్యూట్‌లో..

కోల్‌కతాలోని సాహా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూక్లియర్ ఫిజిక్స్ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన 15 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

- ఇంజినీర్ 'సి': 02
- టెక్నీషియన్ 'బి' (ఎలక్ట్రికల్ వైరింగ్/ సర్వీసింగ్/ మెయింటెనెన్స్): 05
- టెక్నీషియన్ 'బి' (ఏసీ మెయింటెనెన్స్, ఏసీ ప్లాంట్ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్): 01
- టెక్నీషియన్ 'బి' (కంప్యూటర్ అండ్ మెయింటెనెన్స్ ఆఫ్ పెరిఫెరల్స్): 03
- టెక్నీషియన్ 'బి' (ట్రేసర్/డ్రాఫ్ట్స్‌మన్ ఫర్ డ్రాయింగ్ఆఫీస్): 01
- ఎల్‌డీసీ (లోయర్ డివిజన్ క్లర్క్): 05

అర్హత: పోస్టును అనుసరించి పదో తరగతి, ఐటీఐ, బీఈ, బీటెక్, డిగ్రీతో పాటు పని అనుభవం.
ఎంపిక: పోస్టును బట్టి రాత పరీక్ష, ఇంటర్వ్యూ, స్కిల్ టెస్ట్ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 25-08-2023.
అప్లికేషన్ హార్డ్ కాపీ స్వీకరణకు చివరి తేదీ: 06-09-2023.
వెబ్‌సైట్: https://www.saha.ac.in/web/job-opportunities

శ్రీహరికోటలో పారా మెడికల్ పోస్టులు

తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ 56 పారా మెడికల్ పోస్టుల నియామకాలకు సంబంధించి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.

- క్యాటరింగ్ సూపర్‌వైజర్: 01
- నర్స్-బి: 07
- ఫార్మసిస్ట్-ఎ: 02
- రేడియోగ్రాఫర్-ఎ: 04
- ల్యాబ్ టెక్నీషియన్-ఎ: 01
- ల్యాబ్ టెక్నీషియన్-ఎ(డెంటల్ హైజీనిస్ట్): 01
- అసిస్టెంట్ (రాజ్‌భాష): 01
- కుక్: 04
- లైట్ వెహికల్ డ్రైవర్- ఎ: 13
- హెవీ వెహికల్ డ్రైవర్-ఎ: 14
- ఫైర్‌మ్యాన్-ఎ: 08

అర్హత: పోస్టును అనుసరించి పదో తరగతి, సంబంధిత విభాగంలో డిప్లొమా, పీజీ డిప్లొమా ఉత్తీర్ణత, డిగ్రీ, డ్రైవింగ్ లైసెన్స్.
వయసు: 24.08.2023 నాటికి అసిస్టెంట్ ఖాళీలకు 18-28 ఏళ్లు; ఫైర్‌మ్యాన్ 18-25 ఏళ్లు; ఇతర పోస్టులకు 18-35 సంవత్సరాల మధ్య. **ఎంపిక:** రాతపరీక్ష, స్కిల్‌టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఆధారంగా. **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** గుంటూరు, విశాఖపట్నం, తిరుపతి, హైదరాబాద్.
ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ: 24.08.2023.
ఫీజు చెల్లింపు చివరి తేదీ: 25.08.2023.
వెబ్‌సైట్: https://www.shar.gov.in/sdscshar/index.jsp

ప్రవేశాలు

ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డీ

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ ఫ్యాకల్టీల్లో కేటగిరీ-1 కింద పీహెచ్‌డీ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది.
ఫ్యాకల్టీలు: సోషల్ సైన్సెస్, ఆర్ట్స్, ఎడ్యుకేషన్, ఫిజికల్ ఎడ్యుకేషన్, సైన్స్, ఇంజినీరింగ్, ఫార్మసీ, కామర్స్.
అర్హత: సంబంధిత విభాగంలో పీజీతో పాటు (యూజీసీ)-జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ (జేఆర్ఎఫ్) సాధించినవారితో పాటు ఇతర సంస్థల నుంచి జాతీయ ఫెలోషిప్ పొందినవారు.
దరఖాస్తు: యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో సూచించిన దరఖాస్తు నమూనా పూర్తి చేసి, ధ్రువపత్రాల నకళ్లను హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలోని సంబంధిత విభాగాల డీన్ కార్యాలయాలకు పంపించాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 14-08-2023.
వెబ్‌సైట్: https://www.osmania.ac.in/

ఓయూ దూరవిద్యలో ఎంబీఏ, ఎంసీఏ

హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ, ప్రొఫెసర్ జి.రామ్‌రెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్... దూరవిద్య విధానంలో ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: 2 సంవత్సరాలు.
అర్హత: ఎంబీఏ కోర్సుకు ఏదైనా గ్రాడ్యుయేషన్; ఎంసీఏ కోర్సుకు గణితం సబ్జెక్టుగా డిగ్రీ.
ఎంపిక: ప్రవేశ పరీక్ష ఆధారంగా. టీఎస్/ ఏపీ ఐసెట్-2023లో అర్హత సాధిస్తే ఎంబీఏ, ఎంసీఏల్లో నేరుగా ప్రవేశం పొందవచ్చు.
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.900.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 15-08-2023.
రూ.500 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరి తేదీ: 18-08-2023.
వెబ్‌సైట్: http://www.oucde.net/

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో...

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ 2023-24 విద్యా సంవత్సరానికి పీజీ, ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలచేసింది.
కోర్సులు: ఎంఎస్సీ, ఎంఫిల్/పీహెచ్‌డీ, ఎంఏ, ఎంఈడీ, ఎంపీఏ, ఎంపీఎస్, ఎంబీఏ, ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ పీహెచ్‌డీ
సబ్జెక్టులు: మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయోకెమిస్ట్రీ, ప్లాంట్ బయాలజీ, యానిమల్ బయాలజీ, మాస్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, ఇంగ్లిష్, హిందీ, ఫిలాసఫీ, తెలుగు తదితరాలు.
మొత్తం సబ్జెక్టులు: 45
మొత్తం సీట్ల సంఖ్య: 1346.
అర్హత: సంబంధిత సబ్జెక్టులో బ్యాచిలర్ డిగ్రీతో పాటు సీయూఈటీ (పీజీ)-2023 స్కోరు సాధించి ఉండాలి.
ఎంపిక: కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ సీయూఈటీ (పీజీ)-2023 స్కోర్, ఇంటర్వ్యూ, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా.
దరఖాస్తు రుసుము: జనరల్ అభ్యర్థులకు రూ.300; ఈడబ్ల్యూఎస్/ ఓబీసీ-ఎన్‌సీఎల్ అభ్యర్థులకు రూ.200; ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు రూ.125.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 12-08-2023.
ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థుల జాబితా వెల్లడి: 21-08-2023.
ఇంటర్వ్యూ తేదీలు: 30-08-2023 నుంచి 01-09-2023 వరకు.
అడ్మిషన్ కౌన్సెలింగ్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ తేదీ: 14-09-2023.
ఇంటర్వ్యూ లేని పీజీ ప్రోగ్రామ్ అడ్మిషన్ షెడ్యూల్:
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 12-08-2023.
అడ్మిషన్ కౌన్సెలింగ్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ తేదీ: 11, 12, 13-09-2023.
వెబ్‌సైట్: http://acad.uohyd.ac.in/